ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పరీక్షల్లో పేపర్ లీక్ జరిగిన పక్షంలో విచారణకి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర కాబినెట్ నిర్ణయించింది.

2. పాకిస్థాన్ సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదం నిలుపు చేసే వరకు సింధు జల ఒప్పందాన్ని కూడా నిలుపు చేసి ఉంచుతామని మన దేశం స్పష్టం చేసింది.

3. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల సప్లయ్ చైన్ కు అంతరాయం కలిగినప్పటికీ దేశంలో ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రానివ్వలేదని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి జేపి నడ్డా చెప్పారు.

4. గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ క్రీడలలో మన దేశం మొదటి పతకం గెలుచుకుంది. జందు కుమార్ పురుషుల heavyweight పారా పవర్ లిఫ్టింగ్ ఫైనల్ లో కాంస్య పతకం గెలుచుకున్నారు.

---------------------------

**CABINET**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పేపర్ లీక్‌లు, పరీక్షా రంగంలోని అక్రమాలకు సంబంధించి కఠినమైన శిక్షలను ఖరారు యడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు ఆమోదం లభించింది. ఈ ప్రతిపాదిత చట్టాన్ని వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికార వర్గాలు ఆకాశవాణికి తెలియచేశాయి.

పేపర్ లీక్ కేసుల్లో కఠినమైన చర్యలు తీసుకునే నిబంధనలతో కూడిన బిల్లును తీసుకురానున్నట్లు ప్రధానమంత్రి మోదీ నిన్న ఒక వీడియో సందేశంలో ప్రకటించారు. కాగా, పరీక్షా విధానంలో కీలకమైన సంస్కరణలను తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) 47 మంది అధికారులను సర్వీసు నుండి తొలగించింది. ఈ అధికారులలో కొందరిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకోనున్నారు. పేపర్ లీక్‌ల వివాదంలో చిక్కుకున్న ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టారు.

**NSD**

--------------------------------

**NTA**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జనరల్ మేనేజర్ స్థాయిలోని సీనియర్ ప్రొఫెషనల్ నియామకాల కోసం ప్రకటనలను జారీ చేసింది. అలాగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిభా సేతు పోర్టల్ ద్వారా పదిహేను మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి కూడా శ్రీకారం చుట్టింది. ప్రొఫెసర్ కె. రాధాకృష్ణన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ సిఫారసులకు అనుగుణంగా అమలు చేస్తున్న ఏజెన్సీ సంస్థాగత పునర్నిర్మాణంలో ఈ చర్యలు మొదటి అడుగని ఎన్‌టీఏ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

--------------------------------

**TASK FORCE**

పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ unfair means) యాక్ట్, 2024 కింద పేపర్ లీక్‌లు ఇతర పరీక్షా సంబంధిత నేరాలను దర్యాప్తు చేయడానికి ఢిల్లీ పోలీసులు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను (ఎస్టీఎఫ్) ఏర్పాటు చేశారు. వివిధ సంస్థలు నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన నేరాలపై తక్షణ, వృత్తిపరమైన సమగ్రమైన దర్యాప్తు నిర్వహించే బాధ్యత ఈ టాస్క్ ఫోర్స్‌కు ఉంటుందని ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

**NSD**

--------------------------------

**RANDHIR JAISWAL**

పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు మానుకునే వరకు సింధు జలాల ఒప్పందం నిలుపుదల కొనసాగుతుందని  మన దేశం స్పష్టం చేసింది న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, పొరుగు దేశంలో భారత్ కావాలనే వరదలను సృష్టిస్తోందంటూ పాకిస్తాన్ మీడియాలో వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. జులై 20 నుండి 23 వరకు జమ్మూ  దాని పరిసర పరీవాహక ప్రాంతాలలో కురిసిన తీవ్రమైన రుతుపవన వర్షాల కారణంగానే చీనాబ్ నదిలో ప్రవాహాలు ఇటీవల పెరిగాయని ఆయన తెలిపారు. ఎగువ పరీవాహక ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల వల్లే చీనాబ్ నదిలో భారీ వరద స్థాయిలు సంభవించినట్లు పాకిస్తాన్‌కు చెందిన లాహోర్‌లోని వరద అంచనా విభాగం కూడా ధృవీకరించినట్లు ప్రతినిధి పేర్కొన్నారు.

**S/B – RANDHIR JAISWAL**

నదిలో ప్రవాహాలు పెరగడం అనేది భారీ రుతుపవన వర్షాల వల్ల ఏర్పడిన సహజమైన జలసంబంధమైన పరిణామం మాత్రమేనని, భారత్ కావాలని చేసిన చర్య కాదని ఆయన స్పష్టం చేశారు. వరద హెచ్చరికల ఆరోపణలపై స్పందిస్తూ, ప్రత్యేక వరద హెచ్చరికలు జారీ చేయాల్సిన అసాధారణ ప్రవాహ స్థాయికి ఈ కాలంలో నది ప్రవాహాలు చేరుకోలేదని జైస్వాల్ తెలిపారు. అందువల్ల, వరదలకు సంబంధించిన సమాచారాన్ని భారత్ ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టిందనే ఏ వాదనైనా వాస్తవ ప్రాతిపదిక లేనిదేనని ఆయన అన్నారు. ఎప్పుడైనా అలాంటి పరిస్థితి తలెత్తితే, మానవతా దృక్పథంతో దౌత్య మార్గాల ద్వారా పాకిస్తాన్‌తో భారీ వరద సమాచారాన్ని భారత్ పంచుకుంటుందని ఆయన పేర్కొన్నారు. చైనా ప్రకటనపై స్పందిస్తూ, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించదని, తమ వైఖరి ఎప్పుడూ స్థిరంగా ఉంటుందని ప్రతినిధి నొక్కి చెప్పారు. వాస్తవానికి సార్వభౌమత్వ సమస్యలను లేవనెత్తాల్సింది భారతేనని ఆయన ఎత్తిచూపారు. 1963 నుండి జమ్మూ కాశ్మీర్  లడఖ్‌లోని భారత భూభాగాన్ని చైనా చట్టవిరుద్ధంగా ఆక్రమించిందని, అక్కడ భారత్ హక్కును చైనా కూడా అధికారికంగా అంగీకరించిందని ఆయన అన్నారు.

**S/B – RANDHEER JAISWAL**

**NSD**

---------------------------------

**LS- FERTILIZERS**

పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ సంఘర్షణల వల్ల ఏర్పడిన అంతరాయాలు ఉన్నప్పటికీ, దేశ ఎరువుల సరఫరా చైన్ ను రక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని కేంద్ర రసాయనాలు ఎరువుల మంత్రి జేపి నడ్డా చెప్పారు. దేశంలో ఎరువులు ఎటువంటి అంతరాయం లేకుండా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో, 2025-26 కాలంలో జరిగిన ఈ సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా ఎరువులు కీలకమైన ముడిసరుకుల సప్లయ్ చైన్ పై ప్రభావం చూపిందని నడ్డా పేర్కొన్నారు. ఈ సవాళ్లు ఎదురైనప్పటికీ, వివిధ దేశాల నుండి దిగుమతులను వైవిధ్యపరచడం ప్రభుత్వ సమయానుకూల జోక్యాల ద్వారా దేశంలో ఎరువుల లభ్యత చాలా వరకు తగినంతగా ఉందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------------

**RS- CCTVs**

ప్రయాణీకుల భద్రతను పటిష్టం చేయడానికి సెక్యూరిటీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి 3 వేల 215 రైల్వే స్టేషన్లలో 13 వేల 409 ప్రయాణీకుల కోచ్‌లలో సీసీటీవీ నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో శ్రీ వైష్ణవ్ నేడు మాట్లాడుతూ, స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలలో చొరబాటు గుర్తింపు, అనుమానాస్పదంగా తిరగడాన్ని గుర్తించడం కింద పడిపోయిన వ్యక్తిని గుర్తించడం వంటి ఏఐ-ఆధారిత వీడియో అనలిటిక్స్ ఫీచర్లు ఉన్నాయని చెప్పారు. 2023 నుండి 2025 వరకు గత మూడేళ్లలో ఈ ఏడాది జూన్ వరకు 9 వేల 840 భద్రతా సంబంధిత సంఘటనలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

**NSD**

---------------------------------

**PM MODI**

తన వీడియోపై స్పందించి, సలహాలు అందించిన దేశ యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో యువత అందించిన అఖండ మద్దతుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియో ఇప్పటివరకు 30 కోట్ల 30 లక్షలకు పైగా వ్యూస్‌ను దాటింది. విడుదలైన మొదటి 24 గంటల్లోనే అత్యధికంగా వీక్షించిన రీల్‌గా ఇది నిలిచింది.

**NSD**

---------------------------------

**PREZ – DROUPADI MURMU**

భారత-రొమేనియా సంబంధాలను బలోపేతం చేయడంలో అందించిన సేవలకు గాను, రొమేనియాలోని బుకారెస్ట్ యూనివర్సిటీ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు 'డాక్టర్ హానారిస్ కౌసా' గౌరవ డిగ్రీని ప్రదానం చేసింది. ఈ గౌరవాన్ని స్వీకరించిన రాష్ట్రపతి, ఈ పురస్కారాన్ని భారతదేశంలోని 140 కోట్ల ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు ఇది ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న శాశ్వతమైన స్నేహాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. భారతదేశం రొమేనియా మధ్య బలమైన సాంస్కృతిక నాగరికతా సంబంధాలు ఉన్నాయని చెప్పారు.

**NSD**

---------------------------------

**Commonwealth Games**

గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో పురుషుల హెవీవెయిట్ పారా పవర్‌లిఫ్టింగ్ ఫైనల్‌లో జుండు కుమార్ కాంస్య పతకం సాధించడంతో భారత్ తన పతకాల ఖాతాను తెరిచింది. ఆయన తన రెండో ప్రయత్నంలో 190 కేజీల బరువును ఎత్తి 130.9 పాయింట్లు సాధించి, పోడియంపై స్థానం సంపాదించుకుంటూ అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు.

**NSD**

---------------------------------

**T20 CRICKET - IND VS ZIM**

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్ ఈరోజు హరారే వేదికగా జరిగే రెండో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో జింబాబ్వేతో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం

సాయంత్రం 04:30 గంటలకు ప్రారంభం కానుంది. గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన పర్యాటక భారత్ జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది. 126 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 19 బంతుల్లోనే చేసిన అర్ధశతకం (50 పరుగులు) సహాయంతో కేవలం 13.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో జింబాబ్వేతో జరిగిన 15 మ్యాచ్‌లలో భారత్ 12 సార్లు విజయం సాధించగా, జింబాబ్వే మూడు మ్యాచ్‌లలో గెలుపొంది బలమైన రికార్డును కలిగి ఉంది.

**NSD**

--------------------------------

The Union Cabinet has approved a draft Bill to set up fast-track courts and to ensure stricter punishment in cases of paper leaks and exam malpractices. The Cabinet meeting chaired by Prime Minister Narendra Modi at the Parliament House complex approved the draft bill. Sources told Akashvani News that the proposed legislation is expected to be introduced in the Parliament next week. In a video message yesterday, Prime Minister Modi had announced about bringing a bill with provisions of strong action in cases of paper leaks. Meanwhile, in a major bid to bring out serious examination reforms, the National Testing Agency has terminated 47 officials from service. According to sources, Legal and criminal actions will also be taken against some of these officials. This is part of a complete overhaul of NTA that has been in controversy over paper leaks.

The National Testing Agency (NTA) has issued advertisements for a set of senior professional appointments at the level of General Manager. It has also opened the engagement of sixteen Young Professionals through the Pratibha Setu portal of the Union Public Service Commission. NTA in a statement said that these measures represent the first concrete step in the institutional rebuild of the agency that is being implemented in line with the recommendations of the High-Level Committee of Experts chaired by Prof. K. Radhakrishnan.

Delhi Police has constituted a Special Task Force (STF) to investigate offences relating to paper leaks and other examination-related offences under the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. Delhi Police in a statement said that the Task Force will be responsible for conducting prompt, professional, and comprehensive investigations into offences pertaining to public examinations, conducted by different authorities.

The government has said that Indus Waters Treaty remains in abeyance until Islamabad abjures support for cross border terrorism. Briefing media in New Delhi, spokesperson in the Ministry of External Affairs Randhir Jaiswal dismissed Pakistan media reports that India is deliberately causing flooding in the neighbouring country. He added that the recent increase in flows in the River Chenab is a direct consequence of intense monsoon rainfall over Jammu and adjoining catchment areas during 20th to 23rd July. The spokesperson further stated that Pakistan's own Flood Forecasting Division, Lahore, attributed the high flood levels in the River Chenab to heavy rainfall over the upper catchment. He added that the rise in river flows is a natural hydrological response to heavy monsoon rainfall and not the result of any deliberate action by India.

**(S/B RANDHIR JAISWAL)**

On allegations relating to flood warnings, Mr Jaiswal said, river flows during this period did not reach extraordinary discharge levels requiring the issuance of special flood warnings. He said, any suggestion that India deliberately withheld flood-related information is, therefore, without factual basis. He remarked that India will share high-flood data with Pakistan on humanitarian grounds, through diplomatic channels as and when a situation arises. On China's readout, the spokesperson stressed that India does not violate China's sovereignty in any manner and has been consistent. He pointed out that it is actually India that should be raising sovereignty issues. He said China is in illegal occupation of Indian territory in Jammu and Kashmir and Ladakh since 1963, where India's right is officially acknowledged even by China.

**LS- FERTILIZERS:** Union Minister of Chemicals and Fertilizers Jagat Prakash Nadda has informed that the Government has taken comprehensive measures to safeguard the country's fertilizer supply chain and ensure uninterrupted availability of fertilizers despite disruptions

arising from the geopolitical conflict in West Asia.In a written reply to a question in the Lok Sabha, Mr Nadda said, the conflict during 2025-26 affected global supply chains for fertilizers and key raw materials. He said,despite these challenges, fertilizer availability in the country remained largely adequate through diversified sourcing and timely Government interventions. He said, the Government has undertaken sustained efforts to diversify import sources so as to mitigate risks arising from global supply chain disruptions.

**RS- CCTVs:** Union Minister of Railways Ashwini Vaishnaw has informed that CCTV surveillance systems have been provided at 3 thousand 215 railway stations and 13 thousand 409 passenger coaches to strengthen passenger safety and security. In a written reply to a question in the Rajya Sabha, Mr Vaishnaw today said that the installed CCTV cameras at stations are equipped with AI-based video analytics features, such as intrusion detection, loitering detection and fallen person detection. During the last three years from 2023 to 2025 and till June this year, 9 thousand 840 security-related incidents have been detected.

Prime Minister Narendra Modi has thanked country's youth for the response and suggestions following his video. In a social media post, Mr Modi expressed gratitude to the youth for their overwhelming support. The video has now crossed more than 303 million views. It is the most-viewed reel within its first 24 hours.

President Droupadi Murmu was conferred the honorary title of Doctor Honoris Causa by the Bucharest University of Economic Studies in Romania in recognition of her distinguished public service, commitment to education and social inclusion, and contribution to strengthening India-Romania relations. Accepting the honour, the President dedicated the award to the 1.4 billion people of India and said it reflected the enduring friendship between the people of the two countries.

India opened its medal tally at the 2026 Commonwealth Games in Glasgow after Jhandu Kumar clinched the bronze medal in the men’s heavyweight para powerlifting final. He delivered a strong performance by lifting 190kg

in his second attempt, earning 130.9 points and securing a place on the podium.

**T20 CRICKET - IND VS ZIM:** In Men's Cricket, India will take on hosts Zimbabwe in the second T20 International of three-match series at Harare today. The match will begin at 04:30 PM IST. The visitors took 1-0 lead in the game, after a dominant seven-wicket win in the opening match on Thursday. Chasing a target of 126 runs, India reached the score in just 13.2 overs, powered by young opener Vaibhav Sooryavanshi's explosive 50 off 19 balls. India have a strong record against Zimbabwe in T20 internationals, winning 12 of their 15 meetings, with Zimbabwe winning three matches.